గురువారం, మార్చి 28,
2024

4
PM

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

Smart Edition

## జనగామ ఏసీపీ దామోదర్ రెడ్డిపై బదిలీ వేటు




జనగామ : జనగామ ఏసీపీ దామోదర్ రెడ్డిపై బదిలీ వేటు పడింది. ఎన్నికల కోడ్ని బంధనలు ఉల్లంఘించిన కేసులో ఏసీపీ దామోదర్ రెడ్డిని బదిలీ చేస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 23న పెంబర్తి బైపాస్ రోడ్డు సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డితో కలిసి ఏసీపీ దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. దీనిపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో వేటు పడింది.

# ఫోన్ ట్యాపింగ్

## తవ్వే కొద్దీ సంచలన విషయాలు



- డీసీపీ పేరు వెలుగులోకి!
- 15 మంది సంగతేంటి..?
- ఇప్పటికే దర్యాప్తులో కీలక విషయాలను
- రాబట్టిన ఉన్నతాధికారులు
- దర్యాప్తు మరింత వేగం
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం
- బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆ ఇద్దర్నీ పోలీసు అధికారులు విచారణ

### డీసీపీ పేరు వెలుగులోకి!

ఇప్పటికే హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా పనిచేసిన రాధాకిషన్‌రావు పేరు వెలుగులోకి రాగా.. తాజాగా శివారు కమిషనరేట్‌లో టాస్క్‌ఫోర్స్ మాదిరి విభాగానికి(ఎస్‌వోటీ) ఇన్‌చార్జిగా వ్యవహరించిన డీసీపీ పాత్రను దర్యాప్తు అధికారులు గుర్తించారు.

హైదరాబాద్, మార్చి 28:
తెలంగాణలో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తవ్వే కొద్దీ సంచలన విషయాలు బయటికొస్తున్నాయి. ఇప్పటికే దర్యాప్తులో కీలక విషయాలను రాబట్టిన ఉన్నతాధికారులు మరింత వేగం పెంచారు. ఈ కేసులో మరో ఇద్దర్ని.. పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆ ఇద్దర్నీ పోలీసు అధికారులు విచారిస్తున్నారు. కాగా ఈ ఇద్దరు కూడా పోలీసు అధికారులే కావడం గమనార్హం. బుధవారం రాత్రి అధికారులను అదుపులోనికి తీసుకున్న పోలీసులు.. లోతుగా విచారణ చేపడుతున్నారు.

02

ఈ కేసులో నిందితుడైన ప్రణీత్‌రావుతో ఉన్న సంబంధాలపై దర్యాప్తు బృందం ఆరా తీస్తోంది. ఇవాళ అంతా విచారించి.. ఆ ఇద్దరు అధికారులను అరెస్ట్ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కాగా.. ప్రణీత్‌కు సహకరించిన ప్రతి ఒక్కర్నీ విచారించాలని దర్యాప్తు బృందం యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్షాల మధ్య తీవ్ర స్థాయిలోనే మాటల యుద్ధం జరుగుతోంది.

## బండి సంజయ్‌పై
# కేసు నమోదు




హైదరాబాద్ : బీజేపీ నేత, ఎంపీ బండి సంజయ్‌పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. వివరాల్లోకి వెళ్తే.. నాచారం సీఐ నందీ శ్వర్‌రెడ్డి విధి నిర్వహణలో ఉన్న తనపై బండి సంజయ్ దాడి చేశాడని సీఐ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఘట్‌కేసర్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డితో పాటు మరికొందరిపై కేసు నమోదు అయింది.

2

## బల్కంపేట ఎల్లమ్మను దర్శించుకున్న నీతా అంబానీ

హైదరాబాద్: రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ సతీమణి, ఐపీఎల్ ముంబై ఇండియన్స్ టీం యజమాని నీతా అంబానీ ల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. హైదరాబాద్‌లో ముంబై ఇండియన్స్ మ్యాచ్ ఎప్పుడు జరిగినా నీతాఅంబానీ ఎల్లమ్మను దర్శించుకొని స్టేడియానికి వెళు తుంటారు. నీతా అంబానీకి ఆలయ ఈవో కుంట నాగరాజు, చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్‌లు స్వాగతం పలికారు.






## బిస్కెట్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం

రంగారెడ్డి: రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లిలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కాటేదాన్‌లో రవి ఫుడ్స్‌కి చెందిన బిస్కెట్ ఫ్యాక్టరీ లో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా ఫ్యాక్టరీలో మంటలు అలుముకోవడంతో భయంతో కార్మికులు బయటకు పరుగులు తీశారు. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో 100 మంది కార్మికులు ఉన్నట్టుగా తెలుస్తోంది. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. 5 ఫైర్ ఇంజిన్ల తో మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదానికి కారణం తెలియాల్సి ఉంది.

# దుమారం రేపుతున్న
# ఫోన్ ట్యాపింగ్ ఇష్యూ..

### తొలిసారి స్పందించిన కేటీఆర్..




తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాజకీయ దుమారం రేపుతోంది. గ్యారంటీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ట్యాపింగ్ వ్యవహారం తెరమీదకి తీసుకొచ్చారని కేటీఆర్ విమర్శిస్తే లై డిటెక్టర్ పరీక్షకు కేటీఆర్ సిద్ధమా అని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు యెన్నం. బీఆర్ఎస్ ఫస్ట్ టైమ్ రియాక్ట్ అయింది. దీ=ూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ట్యాపింగ్‌పై కామెంట్ చేశారు. 10 లక్షల ఫోన్లను కేసీఆర్ ట్యాప్ చేశారని కాంగ్రెస్ ఆరోపణలు చేస్తుందని..చేస్తే గిస్తే ఒక్కరో ఇద్దరివో ఫోన్లు ట్యాపింగ్ చేసుండొచ్చన్నారు. దొంగల ఫోన్లు ట్యాపింగ్ చేయడమే పోలీసుల పని అన్నారు కేటీఆర్. కేటీఆర్ కామెంట్స్‌పై ప్రత్యర్థి పార్టీలు ఎలా రియాక్ట్ అవుతాయన్నదే ఇప్పుడు ఆసక్తికరమైన అంశం..

02

## సీజేఐ డీవై చంద్రచూడ్‌తో
# సీఎం రేవంత్ భేటీ



భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని తాజ్‌ఫలక్‌నుమాలో సీజేఐతో భేటీ అయ్యారు. రాజేంద్రనగర్‌లో బుధవారం జరిగిన నూతన హైకోర్టు నిర్మాణానికి సీజేఐ డీవై చంద్రచూడ్ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సీజేఐని సీఎం రేవంత్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా హైకోర్టు నిర్మాణం గురించి వారి మధ్య కాసేపు చర్చ జరిగినట్లుగా తెలుస్తోంది.

## రంగంలోకి
# సానియా మీర్జా..!

హైదరాబాద్, మార్చి 28: టెన్నిస్ స్టార్ సానియా మీర్జా పొలిటికల్ ఎంట్రీ ఇవ్వనున్నారనే ఓ చర్చ అయితే పొలిటికల్ సర్కిల్‌లో వైరల్ అవుతోంది. ఈ ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆమె బరిలో దిగనున్నారనే ప్రచారం అయితే సదరు సర్కిల్‌లో సాగుతోంది. హైదరాబాద్ లోక్‌సభ స్థానం ఎంఐఎం పార్టీకి కంచుకోట అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ ఓవైసీకి ప్రత్యర్థిగా సానియాను బరిలో దింపాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

02



# బీఆర్ఎస్,
# కాంగ్రెస్ ఒక్కటే..

2

### ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలి..
### బీజేపీ డిమాండ్



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. ఈ తరుణంలో పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ తరుణంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్..

# దుమారం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ ఇష్యూ..

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాజకీయ దుమారం రేపుతోంది. గ్యారంటీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ట్యాపింగ్ వ్యవహారం తెరమీదకి తీసుకొచ్చారని కేటీఆర్ విమర్శిస్తే%ొా% లై డిటెక్టర్ పరీక్షకు కేటీఆర్ సిద్ధమా అని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. అటు బీజేపీ కూడా ఈ వ్యవహారంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తోంది. మరోవైపు.. ట్యాపింగ్ కేసులో నిందితుల కస్టడీపై తీర్పు రిజర్వ్ చేసింది నాంపల్లి కోర్టు.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెరపైకి వచ్చాక తెలంగాణలో పొలిటికల్ సునామీ చెలరేగింది. మాజీ ప్రభుత్వంపై పార్టీలు మండిపడుతూ వస్తున్నాయి. కొందరు నేతలు మా ఫోన్లు ట్యాప్ చేశారంటూ డీజీపీకి ఫిర్యాదులు అందించారు. ముఖ్యంగా ఈ వ్యవహారంపై బీజేపీ నేత రఘునందన్‌రావు రాష్ట్ర డీజీపీకి కంప్లైంట్ చేశారు. అప్పటి సీఎం కేసీఆర్ ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సాధ్యం కాదన్నారాయన. దీనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు

## తొలిసారి స్పందించిన కేటీఆర్..



రఘునందన్‌రావు. అటు కాంగ్రెస్ నేతలు పలువురు ఇప్పటికే డీజీపీని కలిసి వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.. కేటీఆర్‌ను టార్గెట్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటకు వచ్చాక.. కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు యెన్నం. ఈ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ జైలుకు వెళ్లాల్సిందేనన్నారు. ఈ విషయంలో లై డిటెక్టర్‌కు వస్తారా? అంటూ సవాల్ విసిరారు %మీూ% యెన్నం శ్రీనివాసరెడ్డి.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఇన్నిరోజులు సైలెంట్‌గా ఉంటూ వచ్చిన బీఆర్ఎస్ ఫస్ట్ టైమ్ రియాక్ట్ అయింది. %దీ=ా% వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ట్యాపింగ్‌పై కామెంట్ చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ఆరు గారడీలతో కాలం గడుపుతుందని విమర్శించారు. 10 లక్షల ఫోన్లను కేసీఆర్ ట్యాప్ చేశారని కాంగ్రెస్ ఆరోపణలు చేస్తుందని..చేస్తే గిస్తే ఒక్కరో ఇద్దరివో ఫోన్లు ట్యాపింగ్ చేసుండొచ్చన్నారు. దొంగల ఫోన్లు ట్యాపింగ్ చేయడమే పోలీసుల పని అన్నారు కేటీఆర్. కేటీఆర్ కామెంట్స్‌పై ప్రత్యర్థి పార్టీలు ఎలా రియాక్ట్ అవుతాయన్నదే ఇప్పుడు ఆసక్తికరమైన అంశం..

# బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే..

## ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలి..

## బీజేపీ డిమాండ్



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. ఈ తరుణంలో పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ తరుణంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్.. కేటీఆర్ మాటలను బట్టి.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని బహిరంగంగానే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని విమర్శించారు. ఈ రెండు పార్టీల పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. గురువారం బీజేపి రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. పోలీసులేమో నేతలు చెప్తే ఫోన్ ట్యాపింగ్ చేశామని అంటున్నారని.. కెటిఆర్ ఒక్కరిద్దరి ఫోన్లు ట్యాప్ అయ్యి ఉండొచ్చు అని మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటిలు అమలు చేయకుండా.. వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటివి వాటిని తెర మీదకి తెస్తున్నారనే అనుమానం కల్గుతుందన్నారు. బీఆర్ఎస్ అవినీతి ఎక్కడ బయట పడతాది అనే అభద్రత భావంతో కేటీఆర్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. ఉప ఎన్నిక ల సమయంలో ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేసారంటూ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కి మూల కారణం కేసిఆర్ అని కాంగ్రెస్ చెప్తుందని.. దీని వెనకాల ఉన్న వారందరూ బయటికి రావాలంటే ఈ కేసును సీబీఐకి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ ఎంక్వయిరీకి అప్పజెప్పి రేవంత్ లీకువీరుడు కాదు గ్రీకువీరుడు అని నిరూపించుకోవాలన్నారు.. తన ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందో లేదో విచారణ జరిపి తేల్చాలని డిమాండ్ చేశారు. ఇదిలాఉంటే.. ఇదే కేసు విషయంలో కీలక విషయాలను బయట పెట్టాలని రఘునందనరావు కూడా డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. అంతేకాకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి కూడా తన ఫోన్ ను ట్యాపింగ్ చేశారని ఏకంగా డీజీపీకి ఫిర్యాదు చేశారు.

# లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ ఎనిమిదో జాబితా విడుదల.. సీనియర్ నేతకు దక్కిన ఛాన్స్!

## సీనియర్ నేతకు దక్కిన ఛాన్స్!

లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ.. అభ్యర్థుల ఖరారు ప్రక్రియను పూర్తి చేస్తున్నాయి అన్ని పార్టీలు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అభ్యర్థుల ఎనిమిదో జాబితాను విడుదల చేసింది. బుధవారం రాత్రి ఆలస్యంగా వచ్చిన ఈ జాబితాలో మొత్తం 14 అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. జార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ స్థానాలకు సంబంధించి మొత్తం నాలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులను ప్రకటించారు.

కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాపై మధ్యప్రదేశ్‌లోని గుణ స్థానం నుంచి రావ్ యద్వేంద్ర సింగ్‌కు అవకాశం ఇవ్వగా, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌పై కాంగ్రెస్ విదిశా నుంచి ప్రతాప్ భాను శర్మను పోటీకి దింపింది. ఇక తెలంగాణలో ఉన్న మొత్తం 17 స్థానాలకు గాను ఇప్పటికే 9 సీట్లలో అభ్యర్థులను ఖరారు చేయగా.. తాజాగా మరో నలుగురితో జాబితాను ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ స్థానాలకు మాత్రమే తెలంగాణలో అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.

### కాంగ్రెస్ పార్టీ 8వ జాబితాలోని అభ్యర్థులు

నిజామాబాద్– తాటిపర్తి జీవన్ రెడ్డి
ఆదిలాబాద్(ఎస్టీ)– డాక్టర్ సుగుణ కుమారి
మెదక్– నీలం మధు
భువనగిరి– చామల కిరణ్ కుమార్ రెడ్డి
కాంగ్రెస్ పెండింగ్ సీట్లు:
కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్

దీనికంటే ఒక రోజు ముందు, 2024 మార్చి 26న జరిగిన 'సెంట్రల్ ఎలక్షన్ కమిటీ' (CEC) సమావేశంలో సార్వత్రిక ఎన్నికలకు అభ్యర్థుల పేర్ల ఏడవ జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. ఇందులో ఐదు పేర్లు ఉన్నాయి. నలుగురు పేర్లు



ఛత్తీస్‌గఢ్‌కు చెందినవి కాగా, ఒకరి పేరు తమిళనాడుకు చెందిన నియోజకవర్గాలు ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని సుర్గుజా (ఎస్టీ) నుంచి శశి సింగ్, రాయ్‌గఢ్ (ఎస్టీ) నుంచి డాక్టర్ మైన్ దేవి సింగ్, బిలాస్‌పూర్ నుంచి దేవేంద్ర సింగ్ యాదవ్, కాంకేర్ (ఎస్టీ) నుంచి బీరేష్ ఠాకూర్‌లకు అవకాశం ఇవ్వగా, మైలాడుతురై స్థానం నుంచి ఆర్ సుధ బరిలోకి దిగారు.

## లోక్‌సభ ఎన్నికలను నడిపిస్తున్నది

# ఈసీ కాదు ఈడీ..

## మండిపడ్డ మన్నె క్రిశాంక్



**హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికలను నడిపిస్తున్నది ఈసీ కాదు ఈడీ అని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు.లోక్‌సభ ఎన్నికల సమయంలో కవితను అరెస్టు చేసి జైల్లో పెట్టారు. బీఆర్ ఎస్ పార్టీని, కేసీఆర్‌ను ఎన్నికల సమయం లో ఒత్తిడికి గురి చేయాలనే ఉద్దేశంతో అరెస్టు చేశారు. తెలంగాణకు ఏం చేయలేదనే విషయాన్ని బయటకు రానివ్వకుండా, ఎవర్నీ అడగనివ్వకుండా మోదీ చేశారు. ఇవాళ మీడియాలోమొత్తం ఈడీ, సీబీఐ అరెస్టులపైనే చర్చ జరుగుతుందన్నారు.కశ్మీర్ నుంచి కేరళ వరకు ఈడీ, సీబీఐ కేసులతో మోదీ ప్రతిపక్షాలను భయపెట్టిస్తున్నారని మన్నె క్రిశాంక్ ధ్వజమెత్తారు. ఆప్ నాయకుడు, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. దీంతో ఢిల్లీ, పంజాబ్‌లో ఇదే చర్చ. ఆప్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన లేకపోతోంది. నిన్న కేరళ సీఎం పినరయి విజయన్ కుమార్తెకు ఈడీ నోటీసులు జారీ చేశారు. ఆర్జేడీ నాయకుడి మీద ఈడీ దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలో శివసేన అభ్యర్థి నామినేషన్ వేసిన కొద్ది గంటల్లోనే ఈడీ నోటీసులు వచ్చాయి. తమిళనాడులో డీఎంకే నాయకుడు రాజా మీద పాత కేసులో సీబీఐ వారు చాలెంజ్ చేశారు. ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కూడా మళ్లీ తిరిగి కేసులను బయటకు తీసుకొస్తున్నారు. తృణమూల్ కాంగ్రెస్ నేత మహువా మొయిత్రాపై కూడా ఈడీ నోటీసులు.. ఒక వైపు ఎన్నికల ప్రచారాం చేయాలా..? మోదీ విచారణలో పాల్గొ నాలా..? ఈడీ వాళ్లేమో ఢిల్లీకి రావాలని పిలుస్తున్నారు. సమయం వృథా చేయాలని మోదీ చేస్తున్నారు. కశ్మీర్‌లో ఫారుక్ అబ్దుల్లాకు కూడా ఈడీ నోటీసులు జారీ చేశారు. కశ్మీర్ నుంచి మొదలుకుంటే కేరళ వరకు ఈడీ నోటీసులే. డజన్‌కు పైగా రాష్ట్రాల్లో ఈడీ కేసు లు, దర్యాప్తులు.. లోక్‌సభ ఎన్నికలు నడుస్తుంటే.. ఈడీ, సీబీఐల పేనే చర్చ తప్ప.. మోదీ పాలనపై చర్చ లేదు. ఈ పదేండ్లలో రైతులు, పేదలను మోదీ పట్టించుకోలేదు అని మన్నె క్రిశాంక్ ధ్వజమెత్తారు. బండి సంజయ్ 10వేల కోట్ల అవినీతి అంటాడు, ఈడీ నేమో 100 కోట్ల స్కాం అంటుంది. సుజనా చౌదరీ 6000 కోట్ల బ్యాంక్ స్కాం అని చెప్పిన ఈడీ.. మరి ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. వారికీ లొంగితే అరెస్ట్‌లు, ఈడీ దాడులుండవు. ఎవరు ప్రచారం చేయద్దు.. ఈడీ ఆఫీసుల చుట్టూ తిరగాలి. సమస్యల గురించి ఎన్నికల్లో చర్చకు రాకుండా ఉండాలని ఈడీ దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారు. మా నాయకుడుని ప్రచారం చేయనీయకుండా చేయాలని చూస్తున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలుకు అన్నీ వివరిస్తాం. బీజేపీ ఓడిపోనుంది అందుకే రాష్ట్రాలలో ఉన్న నాయుకులు పైన దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు మన్నె క్రిశాంక్.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక..

## ఓటు హక్కు వినియోగించుకున్న గద్వాల ఎమ్మెల్యే ఎమ్మెల్సీ

**జోగులాంబ గద్వాల :** ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఓటు హక్కు వినియోగించుకునారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఉమ్మడి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా స్థానిక తన ఓటు హక్కును జడ్పీ కార్యాలయం సమావేశం మందిరంలో వినియోగించుకున్నారు. ఎన్నికల కేంద్రంలో జరుగుతున్న ఓటింగ్




సందర్భంగా తన ఓటు వేశారు.

ఖచ్చితంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం అని అన్నారు. ఎమ్మెల్యే వెంటనే ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నిక ప్రశాంతంగా కొనసాగుతున్నది. ఊప ఎన్నిక పోలింగ్‌ను సమీకృత కలెక్టరేట్ కంట్రోల్ రూం వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్,అదనపు కలెక్టర్లతో కలిసి పర్యవేక్షించారు.

# రంగంలోకి సానియా మిర్జా..!



**హైదరాబాద్, మార్చి 28:** టెన్నిస్ స్టార్ సానియా మీర్జా పొలిటికల్ ఎంట్రీ ఇవ్వనున్నారనే ఓ చర్చ అయితే పొలిటికల్ సర్కిల్‌లో వైరల్ అవుతోంది. ఈ ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆమె బరిలో దిగనున్నారనే ప్రచారం అయితే సదరు సర్కిల్‌లో సాగుతోంది. హైదరాబాద్ లోక్‌సభ స్థానం ఎంఐఎం పార్టీకి కంచుకోట అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ ఓవైసీకి ప్రత్యర్థిగా సానియాను బరిలో దింపాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇంకోవైపు లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తోంది. ఇప్పటికే పలువురు ఎంపీ అభ్యర్థులను కాంగ్రెస పార్టీ ఎంపిక చేసి ప్రకటించింది. మరికొన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఆ క్రమంలో అభ్యర్థుల ఎంపిక కోసం.. న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ బుధవారం సమావేశమైంది.

ఈ సమావేశంలో హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి పేరు ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం. ఇక తన రాజకీయ రంగ ప్రవేశంపై సానియా మిర్జా కానీ ఆమె తండ్రి ఇమ్రాన్ మిర్జా కానీ ఎటువంటి ప్రకటన అయితే ఇప్పటి వరకు చేయలేదు. దీంతో హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి ఎవరనే అంశంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి రేపుతోంది. మరోవైపు హైదరాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థిగా మాధవీ లత పేరును ఆ పార్టీ అగ్రనాయకత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ సారి ఎలాగైనా హైదరాబాద్ లోక్‌సభ స్థానాన్ని తమ ఖాతాలో వేసుకోవాలని బీజేపీ నాయకత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఆ క్రమంలో పాతబస్తీతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతోన్న మాధవి లత పేరును బీజేపీ తమ పార్టీ అభ్యర్థిగా ఖరారు చేసిన విషయం విధితమే. హైదరాబాద్ లోక్‌సభ స్థానాన్ని పలు దశాబ్దాలుగా ఎంఐఎం పార్టీ కైవసం చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. హైదరాబాద్ ఎంపీగా ఎంఐఎం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు సలావుద్దీన్ ఓవైసీ, ఆ తర్వాత ఆయన పెద్ద కుమారుడు అసదుద్దీన్ ఓవైసీ వరుసగా గెలుస్తూ వస్తున్నారు. దీంతో ఆ పార్టీకి ఈ నియోజకవర్గానికి కంచుకోటగా మారింది. అలాంటి వేళ హైదరాబాద్ లోక్‌సభ స్థానాన్ని కైవసం చేసుకోనేందుకు బీజేపీ అగ్రనాయకత్వం సైతం మాధవి లతను బరిలో దింపి వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. అలాంటి వేళ ఈ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ సైతం బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపే అవకాశాలు ఉన్నాయని.. దాంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపికపై తీవ్ర కసరత్తు జరుగుతోందనే ఓ చర్చ సైతం పొలిటికల్ సర్కిల్‌లో ప్రచారం జరుగుతోంది. అలాంటి సమయంలో సానియా మిర్జాను రంగంలోకి దింపే అవకాశాలు మెండుగా ఉన్నాయనే ఓ చర్చ సైతం సాగుతోంది. అదీకాక సానియా మిర్జాకి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీతో సన్నిహిత సంబంధాలున్న సంగతి అందరికీ తెలిసిందే.

# పోలీసులను చూసి రోడ్డుపైనే బోలెరో వదిలేసి..



**మహబూబాబాద్, మార్చి 28:** తక్కువ సమయంలో పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించాలనే దురాశతో కొందరు వ్యక్తులు అడ్డదారులు తొక్కారు. భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను స్మగ్లింగ్ చేయడం ప్రారంభించారు. తాజాగా 1300 కిలోల పేలుడు పదార్థాలను వాహనంలో తరలిస్తూ పోలీసులకు పట్టుకున్నారు. ఈ ఘటనలో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేయగా, మరొకరు పరారయ్యారు. ఈ సంఘటన మహబూబాబాద్ బుధవారం (మార్చి 27) చోటు చేసుకుంది. టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రాంనాథ్ కేకన్ కేసు వివరాలు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఎస్సై తాహేర్ బాబా ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. అయితే వీరారం క్రాస్‌రోడ్డు వద్ద బొలెరో వాహనంలో ఉన్న కొందరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు వెంటనే వాహనం ఆపి తనిఖీ చేయగా, అందులో పెద్ద పెద్ద బాక్సులు కనిపించాయి. ఏవిటా అని బాక్సులను ఓపెన్ చేసి చెక్ చూడగా పేలుడు పదార్థాలకు సంబంధించిన ఐటెమ్స్ కనిపించాయి. అందులో జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు భారీగా లభించాయి. అదే వాహనంలో ప్రయాణిస్తోన్న ముగ్గురిలో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేయగా.. ఒకరు పరారయ్యారు. నిందితులను జగిత్యాల జిల్లా వెలగటూరు మండలం జయదేవపేట గ్రామానికి చెందిన కస్తూరి కుమార్, మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం దంటకుంట తండాకు చెందిన బాదావత్ కిశోర్‌లుగా పోలీసులు గుర్తించారు. పేలుడు పదార్థాలను లైసెన్స్ ఉన్న వారు మాత్రమే నిర్ణీత పరిమాణంలో విక్రయించేందుకు అనుమతి ఉంటుంది. అయితే బోలెరో వాహనంలో నిందితుడు కుమార్‌కు వెంకటరమణ ఎంటర్ ప్రైజెస్ పేరు మీద లైసెన్స్ ఉంది. ఆ లైసెన్స్ ప్రకారం కేవలం నిర్ణీత పరిధిలో మాత్రమే పేలుడు పదార్థాలను తరలించే పర్మిషన్ ఉండటంతో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కానీ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో అనుమతి లేకుండా అక్రమంగా పేలుడు పదార్థాలను అమ్ముతూ వీరు పట్టుబడ్డట్లు ఎస్పీ రాంనాథ్ కేకన్ తెలిపారు. ఈ ఘటనలో పరారైన జగిత్యాల జిల్లా వెలగటూరు మండలం జయదేవపేట కస్తూరి సారయ్య కోసం పోలీసులు గాలింపు ప్రారంభించారు.

# పెళ్లింట విషాదం నింపిన రోడ్డు ప్రమాదం

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లాలో పెళ్లింట ఓ రోడ్డు ప్రమాదం విషాదం నింపింది. నిన్న రోడ్డు ప్రమాదం జరిగి బంధువులు మరణించడంతో పెళ్లి ఆగిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన వరుడి తాత నేడు ఆత్మహత్య కు పాల్పడ్డాడు. తెల్లవారితే పెళ్లి.. సంతోషంగా పెళ్లి కూమార్తెను తీసుకువచ్చేందుకు వరుడి తరఫు బంధువులంతా కలిసి ట్రాక్టర్‌లో వెళ్తుండగా ప్రమాదవశాత్తూ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృత్యువాత పడగా, మరో 22 మందికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఆందోల్ మండలం మాన్సాన్ పల్లిలో నిన్న పెళ్లి బృందం ప్రయాణిస్తున్న ట్రాక్టర్ బోల్తా పడి నిన్న ముగ్గురు మృతి చెందారు. పెళ్లి తంతులో భాగంగా పతానం కార్యక్రమం జరిపి వధువును తమ గ్రామానికి తీసుకెళ్లేందుకు వరుడి బంధువులు 29 మంది ట్రాక్టర్‌లో వధువు ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో.. అందోలు మండలం మన్‌సాన్‌పల్లి శివారులోని మూలమలుపు వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి ట్రాలీ బోల్తా పడింది.

## భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా కిరణ్‌కుమార్‌రెడ్డి

ఈ దుర్ఘటనలో బాచారం గ్రామానికి చెందిన జుట్టుగారి సంగమ్మ (45), రావగారి బూదెమ్మ(52), ఆగమ్మ (45) అక్కడికక్కడే మృతి చెందారు. ట్రాలీలోని మిగతా 22 మందికి గాయాలవ్వగా.. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో పలువురు చిన్నారులు కూడా ఉన్నారు. ప్రమాద సమాచారం అందగానే ఎస్సై అరుణ్‌గౌడ్ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జోగిపేటలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం కారణంగా పెళ్లి ఆగిపోయింది. దీంతో వరుడి తాత ఆత్మహత్యకు పాల్పడటం ఆ కుటుంబాన్ని మరింత కలచివేస్తోంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

**తవ్వే కొద్దీ సంచలన విషయాలు**

**డీసీపీ పేరు వెలుగులోకి!**

**15 మంది సంగతేంటి..?**


**ఇప్పటికే దర్యాప్తులో కీలక విషయాలను రాబట్టిన ఉన్నతాధికారులు**

**దర్యాప్తు మరింత వేగం**

**ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం**

**బంజారాహిల్స్ పోలిస్ స్టేషన్‌లో ఆ ఇద్దర్నీ పోలీసు అధికారులు విచారణ**

**హైదరాబాద్, మార్చి 28:** తెలంగాణలో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తవ్వే కొద్దీ సంచలన విషయాలు బయటికొస్తున్నాయి. ఇప్పటికే దర్యాప్తులో కీలక విషయాలను రాబట్టిన ఉన్నతాధికారులు మరింత వేగం పెంచారు. ఈ కేసులో మరో ఇద్దర్ని.. పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. బంజారాహిల్స్ పోలిస్ స్టేషన్‌లో ఆ ఇద్దర్నీ పోలీసు అధికారులు విచారిస్తున్నారు. కాగా ఈ ఇద్దరు కూడా పోలీసు అధికారులే కావడం గమనార్హం. బుధవారం రాత్రి అధికారులను అదుపులోనికి తీసుకున్న పోలీసులు.. లోతుగా విచారణ చేపడుతున్నారు. ముఖ్యంగా.. ఈ కేసులో నిందితుడైన ప్రణీత్‌రావుతో ఉన్న సంబంధాలపై దర్యాప్తు బృందం ఆరా తీస్తోంది. ఇవాళ అంతా విచారించి.. ఆ ఇద్దరు అధికారులను అరెస్ట్ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కాగా.. ప్రణీత్‌కు సహకరించిన ప్రతి ఒక్కర్నీ విచారించాలని దర్యాప్తు బృందం యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్షాల మధ్య తీవ్ర స్థాయిలోనే మాటల యుద్ధం జరుగుతోంది.



డీసీపీ పేరు వెలుగులోకి!
స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు శివారు కమిషనరేట్‌నూ తాకిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా పనిచేసిన రాధాకిషన్‌రావు పేరు వెలుగులోకి రాగా.. తాజాగా శివారు కమిషనరేట్‌లో టాస్క్‌ఫోర్స్ మాదిరి విభాగానికి(ఎస్‌వోటీ) ఇన్‌చార్జిగా వ్యవహరించిన డీసీపీ పాత్రను దర్యాప్తు అధికారులు గుర్తించారు. నాన్–క్యాడర్ అధికారే అయినా.. ఆయన ఆ కమిషనరేట్‌లో రియల్ ఎస్టేట్ పరంగా అత్యంత కీలకమైన దాదాపు అన్ని జోన్లకు డీసీపీగా పనిచేసినట్లు సమాచారం. సదరు అధికారి తన టీమ్‌తో కలిసి రూ.కోట్లలో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు పంజాగుట్ట పోలీసులు అనుమానిస్తున్నారు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో సంచలనం
15 మంది సంగతేంటి..?

రియల్ ఎస్టేట్ పరంగా కీలకమైన జోన్లు కావడంతో.. ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు భూదందాలు, సెటిల్‌మెంట్లు చేసి, విధేయతను చాటుకున్నారని సమాచారం. సదరు డీసీపీ గత ప్రభుత్వ పెద్దలకు సమీప బంధువు కావడంతో.. సీపీ స్థాయి అధికారి కూడా ఆయన చర్యలను పెద్దగా పట్టించుకునేవారు కాదని భావిస్తున్నారు. ఎస్ఐబీలో సేవలందించిన 15 మంది అధికారులు, సిబ్బందికి ఈ కేసుతో సంబంధాలున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. వీరంతా ఏళ్ల తరబడి ఇంటెలిజెన్స్‌లో పాతుకుపోయినట్లు తెలుస్తోంది. కొందరైతే ఎస్పీ, డీఎస్పీ స్థాయిలో పదవీ విరమణ చేసినా.. ఓఎస్డీలుగా కొనసాగారు. ట్యాపింగ్ వ్యవహారంలో వీరు కూడా కీలక పాత్రధారులు అని తెలుస్తోంది. ఎస్ఐబీ కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పక్క రాష్ట్రాలను కూడా తాకినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు

## కేసీఆర్ ఇలాకాలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

**సిద్దిపేట జిల్లా:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఇలాకాలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. కొండపాక మండలం, ఎంపీపీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ప్రస్తుత ఎంపీపీ ర్యాగల సుగుణ దుర్గయ్యపై అవిశ్వాసం నెగ్గింది. దీంతో కొండపాక మండలానికి చెందిన మంచాల అనసూయ కనకరాములు ఎంపీపీగా ఎన్నిక అయ్యారు. ఆరుగురు బీఆర్ఎస్, ఇద్దరు కాంగ్రెస్, ఒక్క బీజేపీ ఎంపీటీసీ లు కలసి నూతనంగా ఎంపీపీగా కొండపాకకు చెందిన మంచాల అనసూయ కనకరాములును ఎన్నుకున్నారు.